Wednesday 11 Aug 2004

ఆంధ్రజ్యోతి

# అమెరికాలో చురుగ్గా భారతీయ ఓటర్ల నమోదు




ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మార్టిన్ ఫ్రాస్ట్‌కు సహకరిస్తున్న డాక్టర్ తారాకుమార్, ప్రసాద్ తోటకూర తదితరులు

గ్రాండ్ ప్రెయిరీ, ఆగస్టు 10: అమెరికాలో ప్రవాస భారతీయ ఓటర్ల నమోదు కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. ఈనెల 7వ తేదీ శనివారం టెక్సాస్‌లోని గ్రాండ్ ప్రెయిరీలో ఉత్తర టెక్సాస్ భారతీయుల సంఘం ఆధ్వర్యంలో 'ఆనంద బజార్' పేరిట జరిగిన భారత స్వాతంత్ర్యదినోత్సవ సంబరాల్లో ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్ టెక్సాస్ (ఐఎఎఫ్‌సి)శాఖ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. టెక్సాస్‌కు చెందిన డెమొక్రటిక్ పార్టీ కాంగ్రెస్ సభ్యుడు మార్టిన్ ఫ్రాస్ట్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ విశిష్ట కార్యక్రమాన్ని చేపట్టినందుకు ఐఎఎఫ్‌సి టెక్సాస్ సమన్వయ కర్త ప్రసాద్ తోటకూరకు అభినందనలు తెలిపారు. ఆసియా వాసులను అమెరికా జనజీవన స్రవంతిలోని తీసుకువచ్చేందుకు, భారత్– అమెరికా సంబంధాలు పెంపొందించేందుకు ఐఎఎఫ్‌సి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ప్రవాస భారతీయులంతా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేయించుకొని నవంబర్ అధ్యక్ష ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

'ప్రేక్షక పాత్ర  వహించి ఆటను వీక్షించే రోజులు పోయాయి. మైదానంలో దిగి ఆడవలసిన సమయ

ం ఆసన్నమయింది. మనమంతా ఓటరుగా పేరు నమోదు చేయించుకొని, ఓటుహక్కును వినియో గించుకొని, వీలైన సందర్భాల్లో అందరూ ఒక్కటై పోటీకి దిగడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో పాలు పంచుకోవాలి. మనం సంఘటితంగా పాల్గొనలేకపోతే అమెరికాలోని ఇరవై లక్షలకు పైగా భార తీయ అమెరికన్లను ఎవరూ పట్టించుకోరు' అని ఐఎఎఫ్‌సి సమన్వయకర్త ప్రసాద్ తోటకూర అన్నారు. వందలాది ప్రవాస భారతీయులను ఓటర్లుగా నమోదు చేయించిన కేతన్ పటేల్, నిరం జన్ పటేల్ తదితరులను ఆయన అభినందించారు. భారతీయులు అధికసంఖ్యలో నివసించే నగ రాల్లోని ఇండియన్ సూపర్ మార్కెట్లలో ప్రతి వారాంతంలోనూ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రవాస భారతీయులను ఐఎ ఎఫ్‌సి ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ తారాకుమార్ రెడ్డి ముఖ్యఅతిథి మార్టిన్ ఫ్రాస్ట్‌కు పరి చయం చేశారు.